జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శుక్రవారం
12 21 2025
సంపుటి 1 సంచిక 9
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



## బిఆర్ఎస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి

3

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చెక్కల శ్రీను గెలుపు కై ప్రచారం నిర్వహించారు, ప్రచారానికి డోర్నకల్ మాజీ శాసన సభ్యులు, డిఎస్ రేడ్యా నాయక్ పాల్గొని ప్రసంగించారు.

## 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ.

4

దశ, హైదరాబాద్:
తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది.



## జాతీయ రహదారిపై రద్దీ.

4

దశ, చౌటుప్పల్:
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువయింది.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో
## ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు షాక్.



రేపే జుబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశం.

**దశ, హైద్రాబాద్ :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు భారీ ఎదురు దెబ్బ తగిలింది. దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటుండగా, శుక్రవారం అత్యున్నత న్యాయస్థానం సంచలన నిర్ణయంతో ప్రభాకర్ రావుకు లొంగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సిట్ ఎదుట రేపే సరెండర్.. ఫిజికల్ టార్చర్ చేయొద్దని ప్రత్యేక ఆదేశాలు**

సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం, ప్రభాకర్ రావు జుబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ (SIT) అధికారుల ఎదుట బేషరతుగా లొంగిపోవాలి. ఈ ఆదేశాలు కేసు దిశనే మార్చేలా ఉన్నాయని న్యాయ వర్గాలు భావిస్తున్నాయి.అయితే, లొంగిపోయే ప్రక్రియలో లేదా తదుపరి దర్యాప్తులో ప్రభాకర్ రావుపై ఎటువంటి శారీరక హింస, ఫిజికల్ టార్చర్ చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టమైన సూచనలు జారీ చేసింది. దర్యాప్తు బృందం పూర్తిగా చట్టబద్ధంగా, మానవహక్కులకు విరుద్ధంగా కాకుండా వ్యవహరించాలని కోర్టు ఆదేశించింది.

**కేసులో కీలక మలుపు**

ఫోన్ ట్యాపింగ్ కేసు ఏకకాలంలో రాజకీయ, చట్టపరంగా ప్రాధాన్యం సంతరించుకున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు పరిశీలనీయంగా మారాయి. ప్రభాకర్ రావు సరెండర్ తర్వాత దర్యాప్తు వేగం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేసు మొత్తానికి ఇది ఒక టర్నింగ్ పాయింట్ గా నిలిచే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు.





# ప్రశాంతంగా తొలి విడుత

### చెదురుమదురు ఘటనలు మినహా.. ప్రశాంతంగా పోలింగ్



### తొలి విడత పంచాయతీ ఎన్నికలలో ..
### కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ హవా

*రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానున్నది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు.*

4లో

### లక్షలాది మంది భారతీయులకు
## కృత్రిమ మేధపై శిక్షణ

మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల.



**దశ, బెంగుళూరు:**

మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్ఠం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు.సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్

మిగతా 4లో



## సింగిల్ డిజిట్‌కు టెంపరేచర్

### మరో 5 రోజులు తీవ్రమైన చలిగాలులు

**దశ, హైదరాబాద్:**

తెలంగాణలో గురువారం నుంచి చలి తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరో 5 రోజులు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని తెలిపింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్ వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 34 డిగ్రీలు తగ్గుతాయని వెల్లడించింది. చలి తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

మిగతా 4వ పేజీలో



## రాహుల్, సోనియాలను కలిసిన రేవంత్

**దశ, న్యూఢిల్లీ:**


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో సమావేశమయ్యారు. ఈ ఉదయం పార్టీ ఎంపీలతో కలిసి ఆయన అధిష్ఠానంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, ప్రభుత్వ పాలన తీరును రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. ముఖ్యంగా, ఇటీవల హైదరాబాద్ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఘన విజయం సాధించిన విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తరలివచ్చాయని ఆయన తెలిపారు. కేవలం రెండు రోజుల్లోనే వివిధ రంగాల్లో కలిపి రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి వివరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అభివృద్ధికి

మిగతా 4లో

### ముంబై స్థాయిలో హైదరాబాద్..
# నాలుగు కార్పొరేషన్లు


**దశ, హైదరాబాద్,:**

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ, పరిధిలోని 27 పెరిఫెరల్ అర్బన్ లోకల్ బాడీలను విలీనం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ వార్డుల సంఖ్యను 150 నుండి 300 కు పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ పాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, ఈ విస్తరణకు అనుగుణంగా వార్డుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టానికి అనుగుణంగా జరిగింది. ప్రస్తుతం గ్రేటర్ పరిధి 650 చ.కి.మీ.లు మాత్రమే ఉండగా, 27 మున్సిపాలిటీలు, 1 గ్రామ పంచాయతీలను కలిపిన తర్వాత ఇది 2,000 చ.కి.మీ.లకు చేరుకుంటుంది. జనాభా 1.3 కోట్లకు పైగా ఉండగా, ప్రతి వార్డులో 40,00050,000 మందులు ఉంటారు. సర్కిల్స్ సంఖ్య 30 నుంచి 57కి




పెరిగింది. ప్రతి మెర్జ్ అయిన మున్సిపాలిటీని ఒక సర్కిల్‌గా పరిగణిస్తారు. గ్రేటర్ విస్తరణ తర్వాత, దీనిని మూడు లేదా నాలుగు చిన్న కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నాయి. ఫలితంగా, ప్రస్తుత ఒక మేయర్ పదవి కాకుండా నాలుగు మేయర్ స్థానాలతో కార్పొరేషన్లు ఏర్పడే అవకాశం ఉంది. మూడు వందల మంది కార్పొరేటర్లతో అంటే పాలన కూడా గందరగోళంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే నాలుగు కార్పొరేషన్లు చేసి..నలుగురు మేయర్లు బాధ్యతలు నిరవహించే అవకాశాలు ఉన్నాయి. వార్డుల సంఖ్య ఖరారు కావడంతో వార్డుల

4వ పేజీలో



## మెస్సీ టూర్ కు ప్రభుత్వానికి సంబంధం లేదు

- ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం.

*దశ, హైదరాబాద్:*
ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ, హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

4వ పేజీలో

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..





## కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి

**దశ, నడిగూడె:** గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగిరెడ్డి రంగమ్మ వీరారెడ్డి ని గెలిపించాలని గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. గురువారం నారాయణ పురం (కేపిగూడెం) గ్రామం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడుతూ... గ్రామం లో ఎన్నో సంవత్సరాలు గా ప్రధాన రహదారి కోసం కృషి చేసి, రోడ్డు నిర్మాణం, డ్రైనేజ్ కాలువ ల నిర్మాణం చేయించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, మాజీ సర్పంచ్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చేసిన అభివృద్ధి ని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రిడ్జ్ పేలి తల్లీకుమారుడు మృతి

**దశ, గద్వాల్:** ఫ్రిడ్జ్ పేలి తల్లీకుమారుడు మృతి చెందిన సంఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండో రోజుల క్రితం ఓ ఇంట్లో ఫ్రిడ్జ్ పేలడంతో ఇద్దరు మహిళలు, ఓ బాలుడు గాయపడ్డాడు. వెంటనే ముగ్గురిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఐసియులో చికిత్స పొందుతూ తల్లీకుమారుడు చనిపోయాడు. గోడకు 20 సెంటీ మీటర్ల దూరంలో ఫ్రిడ్జ్‌ను ఉంచడంతో పాటు వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలని ఎలక్ట్రానిక్ నిపుణులు చెబుతున్నారు. వైరింగ్, ప్లగ్స్ ఎప్పటికప్పుడు చెక్ చేయాలని తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎబివిపి ఓయూ శాఖ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాల విద్యార్థుల సమ్మేళనం యొక్క గోడపత్రికలు ఆవిష్కరణ



**దశ, ఓయూ:** ఏబీవీపీ ఓయూ శాఖ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో జరిగే విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు దృహన్ పిలునిచ్చారు.వారు మాట్లాడుతూ ఈ నెలలో 23,24 తేదీల్లో జరిగే విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిటీ సెక్రటరీ పృథ్వీతేజ,జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్,ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ కమల్ సురేష్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్, తోట శ్రీనివాస్,జశ్వంత్, మోక్షిత్, వినయ్,నాగవీరెందర్,సాయివినీత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ప్రైవేట్ ఆస్పత్రికి రూ. 3లక్షల జరిమానా

**దశ, నల్లగొండ:** నల్లగొండలోని టీఎస్ఆర్ ఆస్పత్రికి రూ.3లక్షల జరిమానా విధిస్తూ నల్లగొండ వినియోగదారుల కమిషన్ బుధవారం తీర్పు వెలువరించింది. కనగల్కు చెందిన ఐతరాజు శోభ గర్భకోశ సంబంధిత సమస్యతో టీఎస్ఆర్ హాస్పి టల్లో డాక్టర్ నాగేశ్వరావును సంప్రదించగా.. 2023 జనవరి 6న ఆమెకు సర్జరీ చేసి గర్భసంచి తొలగించారు. అయినా సమస్య తీరకపోవడంతో హైదరాబాద్లో చూపించగా.. ఆమెకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. టీఎస్ఆర్ ఆస్పత్రి వైద్యుడి నిర్లక్ష్యంగా సర్జరీ చేయడంతోనే క్యాన్సర్కు దారితీసిందని శోభ కుటుంబ సభ్యులు వినియోగదారుల కమిషనన్ను ఆశ్రయించగా.. విచారణ చేపట్టి బాధితు రాలికి ఆస్పత్రి ఖర్చులకు గాను రూ.1,22,000 9శాతం వడ్డీతో, పరిహారం కింద రూ.2,20,000 చెల్లించాలని ఆదేశించారు.

## తార్నాక రహదారుల అభివృద్ధికి డిప్యూటీ మేయర్ ప్రత్యేక పర్యటన



**దశ, ఓయూ:** తార్నాకలో రోడ్ల విస్తరణ, మరమ్మతులు కీలక సమస్యగా నిలుస్తున్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఈరోజు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్వీట్ నెంబర్ వన్ లైన్ ప్రాంతంలో నూతన రోడ్డుపనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా అధికారులు తో మాట్లాడిన ఆమె, తార్నాక డివిజన్‌లో రహదారుల దయనీయ పరిస్థితిని వివరించి, తాత్కాలికం కాకుండా శాశ్వత స్థాయిలో నాణ్యమైన రోడ్లను రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని ఆదేశించారు. స్థానికులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్, తార్నాక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి జిహెచ్ఎంసి బడ్జెట్ నుండి అవసరమైన రహదారి పనులు ఆమోదించేందుకు కృషిచేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# ఇండిగో ప్రయాణికులకు భారీగా కాంపన్సేషన్

❖ *5000 నుంచి రూ. 10000 వరకు పరిహారం*



**దశ, ముంబై:** ఇండిగో విమానాలు వరుసగా రద్దు కావడంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. తొమ్మిది రోజుల్లో ఐదు వేలకు పైగా విమానాలు రద్దు కావడంతో టికెట్లు బుక్ చేసుకుని ఎయిర్‌పోర్టుకు చేరుకున్న వారిపై తీవ్ర ప్రభావం పడింది. ఇప్పుడు ఈ ప్రయాణికులకు శుభవార్త అందింది., తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వారికి రూ. 5000 నుంచి రూ. 10000 వరకు పరిహారం అందజేస్తారు. ఈ మొత్తం ట్రావెల్ వోచర్ల రూపంలో లభిస్తుంది. వచ్చే 12 నెలల వరకు ఏదైనా ఇండిగో విమానంలో ఉపయోగించవచ్చు. ప్రయాణికులు 5000 నుంచి 10000 రూపాయల వరకు పరిహారం ఎలా పొందవచ్చు. దీనికి సంబంధించిన నియమాలు ఏమిటో చూద్దాం. విమానం బయలుదేరడానికి 24 గంటల ముందు రద్దు అయితే, వారికి రూ. 5000 నుంచి రూ. 10000 వరకు వోచర్ ఇస్తారు. ఈ మొత్తం విమానం బ్లాక్ సమయం, మార్గంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు, విమానాశ్రయాల్లో గంటల తరబడి చిక్కుకుపోయిన ప్రయాణికులు, రద్దీలో నిలబడవలసి వచ్చిన లేదా పదేపదే గేట్‌లను మార్చుకోవలసి వచ్చిన వారికి ప్రత్యేకంగా రూ. 10000 వరకు ప్రయాణ వోచర్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. డిసెంబర్ 2 నుంచి 5 మధ్య జరిగిన గందరగోళంలో చేదు అనుభవం ఎదుర్కొన్న ప్రయాణికులకు ప్రాధాన్యత ఇస్తామని ఎయిర్‌లైన్ ఇప్పటికే తెలిపింది. అంటే, మీరు కూడా ఈ సమయంలో ఇబ్బందులు పడిన ప్రయాణికుల్లో ఒకరైతే, పరిహారం కోసం అర్హులు.

### క్లెయిమ్ కోసం ఏమి చేయాలి?

ఈ పరిహారం ఎలా వస్తుందనే ప్రశ్న ఇప్పుడు చాలా మంది ప్రయాణికుల మనస్సులో ఉంది? దీని కోసం మార్గం సులభం. మీ విమాన బుకింగ్ వివరాలు ఉన్న డాక్యుమెంట్‌లను ఉంచుకోండి. ఆ తర్వాత ఇండిగో వెబ్‌సైట్, మొబైల్ యాప్ లేదా కస్టమర్ కేర్ ఛానెల్‌కి వెళ్లండి. అక్కడ రీఫండ్, పరిహారం విభాగంలో మీ రద్దు చేసిన విమానం PNR, ప్రయాణ తేదీ, చిక్కుకున్న పరిస్థితి, వచ్చిన సందేశాల పూర్తి రికార్డ్‌ను అప్‌లోడ్ చేయండి. మీరు విమానాశ్రయంలో గంటల తరబడి వేచి ఉండవలసి వస్తే, ఫోటోలు, వీడియోలు లేదా సిబ్బంది ఇచ్చిన సూచనల స్క్రీన్‌షాట్‌లు చాలా సహాయపడతాయి.

చాలా మంది ప్రయాణికులు రీఫండ్ తీసుకుని వదిలేస్తారు, కానీ ఈసారి విషయం పెద్దది. అందుకే ఎయిర్‌లైన్ స్వయంగా ప్రయాణికుల నుంచి రికార్డ్‌లను అడుగుతోంది. తద్వారా వోచర్‌లను త్వరగా జారీ చేయవచ్చు.నిర్ణీత సమయంలో ఇండిగో సమాధానం ఇవ్వకపోతే లేదా క్లెయిమ్ పెండింగ్‌లో ఉంటే, DGCA ఫిర్యాదు పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోండి. అక్కడ నుంచి విషయం నేరుగా రెగ్యులేటర్‌కు చేరుకుంటుంది. ఎయిర్‌లైన్ సమాధానం చెప్పాలి. మీరు కోరుకుంటే, వినియోగదారుల కమిషన్ మార్గం కూడా తెరిచే ఉంది. ఈసారి నష్టాన్ని భర్తీ చేస్తామని ఇండిగో తెలిపింది. మీరు మీ క్లెయిమ్‌ను సకాలంలో, సరైన విధంగా దాఖలు చేయాలి.



## బలరాంనగర్ వద్దు నేరేడ్మెట్ కావాలా

**దశ, మేడ్చల్ మల్కాజిగిరి:** జిహెచ్ఎంసి పునర్విభజనలో ఇంత ముందుకున్న మల్కాజిగిరి డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి ఒకదానికి బలరాం నగర్ మరొక దానికి సఫిల్గుడా పేరు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నేరెడ్మెట్ స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా నేరేడ్మెట్ వాసులు మాట్లాడుతూ బలరాం నగర్ అనే పేరును తొలగించి నేరేడ్మెట్ డివిజన్ గా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేరేడ్మెట్ వాసులకు రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్లో టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ గ్రామ పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.బాలలింగం,చాకో,పీ.బీ.సుందర్ యాదవ్, తుపాకుల జనార్ధన్,గంగాధరి కృష్ణ,జీ.శ్రీనివాస్ యోదవ్, ఎల్లిమెల గణేష్,బళ్లారి అశోక్,సానాది శంకర్,తుపాకుల కోటేశ్వర్,టి.మురళీ గౌడ్, కటికల నరేష్,ఈ.నందు యాదవ్, ఏ.ఎల్.లక్ష్మీపతి,మోర శ్రికాంత్,జే.శివ,పీ. ఈశ్వర్ యాదవ్,బీ.ఈశ్వర్ గౌడ్,జీ.రమేష్,ఏ.రాజు, పీ.శ్రీసైలం,ఎస్.రాజ్ గౌడ్, సూరి, ఎల్లిమెల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నరేగా నుంచి 16 లక్షల పేర్లు తొలగింపు

❖ *118 లక్షలపేర్లు చేరిక*



**దశ, న్యూఢిల్లీ:** లోక్‌సభలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖనునరేగా జాబ్ కార్డుల నుంచి ఎంత మంది కార్మికుల పేర్లను తొలగించారు అని ప్రశ్నించారు. ఇది EKYC కారణంగా జరిగిందా? దీనికి సంబంధించి అక్టోబర్ 14 నుంచి నవంబర్ 14 మధ్య సమాచారం కోరారు. దీనికి సమాధానంగా, లోక్‌సభలో గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ మాట్లాడుతూ, అక్టోబర్ 10 నుంచి నవంబర్ 14, 2025 మధ్య 16.31 లక్షల మంది కార్మికుల పేర్లను నరేగా జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించారు. నరేగా జాబ్ కార్డులను తొలగించడం అనేది ఒక సాధారణ ప్రక్రియ, దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్వహిస్తుంది.మంత్రి EKYC గురించి కూడా సమాచారం ఇచ్చారు, తొలగించిన పేర్లకు EKYC అమలు చేయడం ప్రధాన కారణం కాదని తెలిపారు. మంత్రి ప్రకారం, జాబ్ కార్డులను ప్రధానంగా నకిలీ లేదా నకిలీవిగా గుర్తించినప్పుడు, కుటుంబం గ్రామాన్ని విడిచిపెట్టి శాశ్వతంగా వేరే చోట స్థిరపడినప్పుడు, గ్రామ పంచాయతీ పట్టణ ప్రాంతంగా ప్రకటించినప్పుడు లేదా జాబ్ కార్డు హోల్డర్ మరణించినప్పుడు తొలగిస్తారు. అర్హత కలిగిన కార్మికుడి జాబ్ కార్డు తొలగించకుండా చూసుకోవడానికి రాష్ట్రాలకు కఠినమైన మార్గదర్శకాలు కూడా జారీ చేశామని ఆయన అన్నారు. నరేగా లో హాజరును నమోదు చేయడానికి యాప్ ఇప్పటికే తప్పనిసరి చేశారు. కార్మికుల రెండు టైమ్‌స్టాంపులు, జియోట్యాగ్ చేసిన ఫోటోలు ప్రతిరోజూ అప్‌లోడ్ చేస్తున్నారు.

వేతన చెల్లింపులో ఆలస్యం కాకుండా ఉండటానికి ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ అమలు చేశారు. ఈ సాంకేతిక ఏర్పాట్ల కారణంగా ఎవరి జాబ్ కార్డు తొలగించలేదని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఆర్థిక సంవత్సరం 202526లో డిసెంబర్ 5 నాటికి మొత్తం 54.02 లక్షల జాబ్ కార్డులు తొలగించారు, అయితే 118.57 లక్షల మంది కొత్త కార్మికులు ఈ పథకంలో చేరారు. అంటే, పథకంలో కొత్త నమోదులు తొలగించిన పేర్ల కంటే చాలా ఎక్కువ.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి: బీజేపీ

❖ *బీజేపీ జిల్లా పదాధికారుల ముఖ్య సమావేశం*




**దశ, ఎల్బీనగర్ :** బీజేపీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇన్‌చార్జి ఆలే భాస్కర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మన్సూరాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా పదాధికారుల ముఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆలే భాస్కర్ మాట్లాడుతూ... "భారతీయ జనతా పార్టీ బలం బూత్ స్థాయిలోనే ఉందని, ప్రతి బూత్ కమిటీ, శక్తికేంద్ర కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి బలోపేతం చేస్తే విజయం మనదేనన్నారు. రంగారెడ్డి జిల్లాలో రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఘన విజయానికి తీసుకెళ్లే బాధ్యత మనందరిదని తెలిపారు. కార్యకర్తల శ్రమే పార్టీకి నిజమైన శక్తి... ప్రతి ఇంటికీ బిజెపి సిద్ధాంతాలను చేరవేస్తాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బోల్గాం యష్పాల్ గౌడ్, బండారి భాస్కర్, అసెంబ్లి కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## కాలనీకి వెళ్లే రోడ్డు మూసివేత

❖ *రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి*
❖ *జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన స్థానికులు*



**దశ, ఎల్బీనగర్ :** ఎన్నో ఏళ్లుగా ఉన్న కాలనీకి వెళ్లే రోడ్డును కొందరు ఆక్రమించి, మూసి వేశారు. ప్రజలు, వాహనాలు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా ప్రీకాస్ట్ నిర్మాణించారు. కాగా, రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సామ నగర్ కాలనీవాసులు గురువారం జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు, సాయికుమార్, ఎల్.శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ.. సాహెబ్ నగర్ కలాన్ నుంచి సామ నగర్ కు వెళ్లే దారిలో ఉన్న కాలనీకి మెయిన్ రోడ్డు నుంచి కాలనీకి వెళ్లకుండా కొందరు వ్యక్తులు రోడ్డును మూసివేశారన్నారు. సామ నగర్ లో భాష్యం బ్లూమ్ స్కూలు పక్కన సర్వే నంబర్ 70లో నూతనంగా కాలనీ వెలసిందని తెలిపారు. ఈ కాలనీకి వెళ్లడానికి సాహెబ్ నగర్ కలాన్ నుంచి సామ నగర్ ప్రధాన రోడ్డు నుంచి ఇటీవల ప్రభుత్వం రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. ఇప్పుడు రోడ్డును ఆక్రమించి, అడ్డుగా గోడ నిర్మించి, మూసివేశారని తెలిపారు. రోడ్డు లేకపోవడంతో కాలనీవాసులు సుమారు రెండు కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్లాల్సి వస్తుందన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్లు నవజీవన్ రెడ్డి, లచ్చిరెడ్డికి ఫిర్యాదు చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, రోడ్డుపై నిర్మించిన గోడను తొలగించి, రోడ్డును పునరుద్ధరించాలని కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి సర్పంచ్ అభ్యర్థి తిరుపతి



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీకి జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంతర్పుల తిరుపతి తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవకుడిగా, చదువుకున్న విద్యావంతుడిగా గ్రామ సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి ఆదుకుంటానని ప్రతి గడపను తడుతూ గ్రామ ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్నారు. తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తానని మాటిస్తున్నానని తెలిపారు.తన గుర్తు ఫుట్ బాల్ పై మూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్లారెడ్డిపేట గ్రామస్తులను కోరారు. అలాగే 12వ వార్డు బిజెపి బలపరిచిన అభ్యర్థి మాలోత్ కిరణ్ నాయక్ తన వార్డులో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ప్రజల మనిషిగా ప్రజా సమస్యలను తెలిసిన వ్యక్తిగా, చదువుకున్న విద్యావంతుడుగా,వార్డు సమస్యలను పరిష్కరించి ఎల్లప్పుడూ అందరికి అందుబాటులో ఉంటానని, తనని గెలిపిస్తే వార్డు ప్రజలకు సేవ చేస్తానని తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తున్నాడు.. తన గుర్తు స్టూల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, నంది నరేష్, పారిపెల్లి సంజీవరెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..





## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడికి పరామర్శ

**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, భూపతి కాశయ్య తండ్రి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, భూపతి బాలమల్లు డోర్నకల్ మాజీ శాసన సభ్యులు, డి ఎస్ రేడ్యానాయక్ పరామర్శించారు, గత రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు, విషయాన్ని తెలుసుకొని పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు వారి వెంట బి ఆర్ఎస్ నాయకులు గందసిరి వెంకన్న, మంగ్య నాయక్, చంద్రశేఖర్,యాకూబ్, బి ఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శిరీష లు పాల్గొన్నారు.

## తార్నాక ప్రజా సమస్యలపై డిప్యూటీ మేయర్ ప్రత్యక్ష పర్యటన – త్వరిత పరిష్కారానికి హామీ



**దశ, ఓయూ:** గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గురువారం GHMC అధికారులతో కలిసి తార్నాక డివిజన్‌లోని గోకుల్‌నగర్ కిమ్తో కాలనీ ప్రాంతాన్ని విస్తృతంగా పర్యటించారు. స్థానికులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ధ్వంసమైన రహదారులు, తాగునీటి సరఫరా లోపాలు, పార్క్ అభివృద్ధి పనుల ఆలస్యం, డ్రైనేజ్ సమస్యలు, వీధిదీపాల లోపాలు వంటి అంశాలను ప్రజలు ఉద్భవించగా, డిప్యూటీ మేయర్ వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని, తార్నాక డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయించేందుకు ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్ల మరమ్మతులకు త్వరలోనే టెండర్లు పూర్తవుతాయని, తాగునీటి సమస్యలపై వాటర్ బోర్డుతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రజా అవసరాలపై ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి సమస్యను ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంచి సమయానుకూలంగా పరిష్కరించనున్నట్లు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం: జిల్లా ఎస్పీ

- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు



**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని,కౌంటింగ్ కేంద్రల వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని మొదటి విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని , నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.




## బిఆర్ఎస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి

- ఓటు అడిగే హక్కు బి ఆర్ఎస్ పార్టీకే ఉంది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లైన ఒక్క హామీ నెరవేర్చలేదు
- గుండంరాజుపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా నేనే నిధులిచ్చి, అభివృద్ధి చేసాను
- నేను ఎవరిని విమర్శించను, అన్నిటికీ ఆ దేవుడే చూసుకుంటాడు
- సర్పంచ్ అభ్యర్థి చెక్కల శ్రీను గెలుపు కై ప్రచారం
- మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రేడ్యానాయక్



**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చెక్కల శ్రీను గెలుపు కై ప్రచారం నిర్వహించారు, ప్రచారానికి డోర్నకల్ మాజీ శాసన సభ్యులు, డిఎస్ రేడ్యా నాయక్ పాల్గొని ప్రసంగించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ లోని పల్లెలు, పట్టణాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి చెందాయన్నారు, అదేవిధంగా డోర్నకల్ నియోజక వర్గంలో గ్రామగ్రామాన రోడ్లు, పాఠశాల భవనాలు,నిర్మాణాలకు నిధులు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు,కాంగ్రెస్ పాలన వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు, వచ్చే ఎన్నికల్లో మళ్ళీ బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దని కార్యకర్తలకు సూచించారు, జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెక్కల శ్రీను కి ఇతర పార్టీల నాయకుల ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి అధిక మెజారిటితో గెలిపించి. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు, శ్రీశైలం, శ్రీను, యా కన్న, వెంకన్న,మల్లయ్య,ఉప్పలయ్య విజయ్,పార్టీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఇబ్బంది పెట్టే 10 తరగతి పరీక్షల షెడ్యూల్ మార్చాలి



- పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు

**దశ ఓయూ:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈరోజు *కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలాస్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.ఈనెల 8వ తారీఖున పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా,వచ్చే ఏడాది మార్చ్ 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని బోర్డు డైరెక్టర్ వి.పి శ్రీహరి షెడ్యూల్ రిలీజ్ చేశాడు. తెలంగాణ రాష్ట్రంలో 5.27 లక్షల మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు.

వీరందరూ కూడా పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ పరీక్షల షెడ్యూల్ ను పరిశీలిస్తే 35 రోజులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీన్నిగమనిస్తే ఒక్కొక్క పరీక్షకు మధ్య 3 నుంచి 5 రోజులు సెలవులు వస్తున్నాయి. దీనివలన విద్యార్థులలో పరీక్షల పట్ల శ్రద్ధ తగ్గుతుంది. మరియు కొంతమంది మంది విద్యార్థులలో మానసిక ఒత్తిడి,భయాందోళన పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. కనుక పాత పద్ధతి లాగానే కొనసాగించాలి.లేదా ఒక్కో పరీక్షకు 1లేదా 2 రోజులు సెలవు ఉంటే సరిపోతుంది అన్నారు.

ఈ షెడ్యూలు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు భారంగా మారుతుంది అన్నారు. దీనివలన 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలపై కనీసస్థాయిలో దృష్టి పెట్టలేరు. వీటి ఫలితాలు విడుదల చేయడం ఆలస్యం అవుతుంది. కార్పొరేట్ జిల్లా స్థాయి ర్యాంకుల కోసం పోటీపడి పరీక్షల్లో స్కూళ్ళలా ర్యాంకుల కోసం పోటీపడి పరీక్షలలో జిల్లా అధికారులు జోక్యం చేసుకోవడం ద్వారా పరీక్షల వ్యవస్థ స్థాయి దిగజారుతుందన్నారు .కావున అధికారులు విద్యార్థుల మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకొని పరీక్షల షెడ్యూల్ సవరించి తిరిగి విడుదల చేయాలని మా సంస్థ తరపున మిమ్మల్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు తీగల శ్యామ్, షేక్ అసిఫ్,సి.హెచ్.మౌనిక పాల్గొన్నారు.

## 2 నిమిషాల పాటు దంతాలను బ్రష్‌తో తోమాలి

- సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి

**దశ, హైదరాబాద్:** అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి





సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి.

కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది.

దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

### ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి ఉంచకూడదు

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం



- పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం

**దశ, సూర్యాపేట:** అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, గాయత్రి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమలతో దీక్ష చేస్తారు అని అన్నారు. ఉదయాస్తమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు అని తెలిపారు.స్వాములకు అన్నదానం పుణ్యకార్యం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మా పెళ్లి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఆధ్యాత్మిక హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు అని ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు అని ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సినిమా దశ

## 'అఖండ 2' సినిమాకు తెలంగాణ హైకోర్టు షాక్

- టికెట్ రేట్ల పెంపు జీవో రద్దు

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' చిత్రానికి విడుదల ముందు ఊహించని షాక్ తగిలింది. తెలంగాణలో ఈ సినిమా ప్రీమియర్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్లు ప్రారంభం కానుండగా ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే, 'అఖండ 2' సినిమాకు ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం, టికెట్ ధరలు పెంచుకోవడానికి వీలు కల్పించడాన్ని సవాలు చేస్తూ అడ్వకేట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ



చేపట్టిన న్యాయస్థానం, ప్రభుత్వ జీవోను తక్షణమే నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర హోంశాఖ, చిత్ర నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన ఈ భారీ యాక్షన్ చిత్రం రేపు (డిసెంబర్ 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ రాత్రికి ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడి పాత్ర పోషించారు. తాజా కోర్టు ఆదేశాలతో ఇవాళ రాత్రి జరగాల్సిన ప్రీమియర్ షోలపై గందరగోళం నెలకొంది. టికెట్ ధరల విషయంలోనూ సందిగ్ధత ఏర్పడటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..

04
శుక్రవారం
12-12-2025
WWW.DASHANEWS.COM



## ఎన్నికల నిబంధనలకు లోబడి పర్యవేక్షణ

**దశ, కొమురం భీం ఆసిఫాబాద్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి మొదటి విడత పంచాయితీ ఎన్నికలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలంలోని తుమ్మగూడ, సిర్పూర్ (యు) మండలంలోని రాఘాపూర్, జైనూర్, లింగాపూర్ మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించామని అన్నార. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోని గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్ సరఫరా, ర్యాంప్ సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచన చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్, సోనియాలను కలిసిన రేవంత్

**మొదటి పేజీ తరువాయి**
ఈ పెట్టుబడులు ఎలా దోహదపడతాయో ఆయన వివరించినట్లు తెలుస్తోంది.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## ముంబై స్థాయిలో హైదరాబాద్..
# నాలుగు కార్పొరేషన్లు


**మొదటి పేజీ తరువాయి**
డీలిమిటేషన్ ప్రక్రియను GHMC త్వరలో చేపట్టనుంది. ఈ ప్రక్రియలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిపాలనా విభాగాలతో సమన్వయం చేసుకోనుంది. ప్రస్తుత GHMC కౌన్సిల్ టర్మ్ ఫిబ్రవరి 11, 2026కు ముగుస్తుంది.

ఆ తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశంఉంది. ఇప్పటికి అయితే 300 వార్డులతో ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్, BRS, BJP, AIMIM మధ్య తీవ్ర పోటీ జరుగుతుంది. 2020 ఎన్నికల్లో BRS 56 సీట్లు, BJP 48, AIMIM 44, కాంగ్రెస్ 2




సీట్లు సాధించాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఫేవరేట్ గా బరిలోకి దిగనుంది.

## జాతీయ రహదారిపై రద్దీ



**దశ, చౌటుప్పల్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపైవాహనాలరద్దీఎక్కువయింది. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా పట్టణం నుండి వాహనదారులు పల్లెబాట పట్టారు. హైదరాబాద్ నుండి నల్గొండ సూర్యాపేట మిర్యాలగూడ ఖమ్మం లకు ఆర్టీసీ బస్సుల్లో ప్రైవేట్ వాహనాల్లో ఓటర్లు భారీగా బయలుదేరారు

## మెస్సీ టూర్‌కు ప్రభుత్వానికి
# సంబంధం లేదు

**ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం.**

**దశ, హైదరాబాద్:**

ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు. ఈ ఈవెంట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో కలిసిన ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు.'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్ రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆయన పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు కూడా రెండు జట్లుగా విడిపోయి ఆడనున్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రశాంతంగా
# తొలి విడుత

**దశ, హైదరాబాద్:**

తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు.

**తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ హవా.**





దశ, హైదరాబాద్:
తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది తొలి స్థానంలో ఉంది. కాంగ్రెస్ ఇప్పటి వరకు 662, స్థానాలలో గెలుపొందగా బిఆర్ఎస్ 259 , బిజెపి 51 , ఇతరులు152 స్థానాలలో విజయం సాధించారు. వార్డు మెంబర్లలో కాంగ్రెస్ 11230 స్థానాలలో గెలుపొందగా బిఆర్ఎస్ 5000, బిజెపి 2000, ఇతరలు 7500 స్థానాలలో విజయ దుందుభి మోగించారు. కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఇతరుల స్థానాలలో గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

## సింగిల్ డిజిట్‌కు టెంపరేచర్

**మొదటి పేజీ తరువాయి ..**ఉదయం పూట ప్రయాణాలు సాధ్యమైనంత వరకు వాయిదా వేసుకోవడం మంచిది అంటున్నారు. హైదరాబాద్, తెలంగాణలోని ఇతర ప్రాంతాలలో గురువారం నుండి చలి మరింత తీవ్రం కానుంది. రాబోయే ఐదు రోజులు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ , హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక నేడు గురువారం తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. గత 24 గంటలలో హైదరాబాద్, పరిసర జిల్లాలలోని అనేక ప్రాంతాలలో సింగిల్ డిజిట్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా మైనంబాద్ ప్రాంతంలో 6.6 కనిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఇబ్రహీంపట్నం 7.7, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, శెరిలింగంపల్లి 8.4, రాజేంద్రనగర్ 9.2, మౌలాలి 9.4, బీహెచ్ఈఎల్ 10.5, గచ్చిబౌలి 11.4, కుత్బుల్లాపూర్ 11.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగితా ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు 1213 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు,అనారోగ్యంతో ఉన్నవారు చలి నుంచి కాపాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వెచ్చని దుస్తులు ధరించడం, వేడి పానీయాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చలిగాలుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు




## భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ

**మొదటి పేజీ తరువాయి**
ఫ్లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు.భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈశ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన
# మొదటి విడత ఎన్నికలు

**ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**దశ, కొమురం భీం ఆసిఫాబాద్:** మొదటి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలం కొఠారి గ్రామపంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్.పి. నితిక పంత్, ఎన్నికల పరిశీలకులు వి.శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచిస్తూ పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రం ఆవరణలో పోటీ చేయు సర్పంచ్, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత నమూనాలో నమోదు చేయాలని స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం 1 గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు వరుసలో ఉన్న వారందరికీ ఓటు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని, సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవరిని అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ

**రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు..**
**బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు..**

**దశ, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించించి.ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల




వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇకగతంలోబీఆర్ఎస్ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు.

ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్‌మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.మరోవైపు.. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ ప్రక్రియలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇందులో ఏ ఒక్క దళారీ డబ్బులు దండుకునే అవకాశం లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరిస్తున్నట్లు తెలిపాయి. ఆధార్ ధృవీకరణ తర్వాత.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో జారీ చేస్తున్నట్లు వెల్లడించాయి.సాధారణంగా సంవత్సరానికి రూ. 1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్న తెలంగాణ నివాసితులు ఈ పథకానికి అర్హులు అని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సీఎం సహాయ నిధి.. అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు గొప్ప భరోసా ఇస్తూ.. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.